ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
20
బుధవారం 2 ఆగస్టు 2017



విద్యార్థుల అభివృద్ధికి కృషి..

- కౌటాల కేజీబీవీని సందర్శించిన రాష్ట్ర పరిశీలకుడు జయాకర్
- సౌకర్యాలపై విద్యార్థుల నుంచి వివరాల సేకరణ

- కౌటాల 6లో



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు జయాకర్



ఉపాధిహామీ రిక'వరీ'..

- ప్రహసనంగా మారిన సోషల్ ఆడిట్
- అక్రమాలలో 30 శాతం కూడా రికవరీ పూజ్యమే
- రికవరీ చేయాల్సింది రూ.77.27 లక్షల నిధులు
- ఉమ్మడి జిల్లాలో రికార్డుల గందరగోళమే కారణం
- ఇప్పుడిప్పుడే ఫైళ్లు కదిలిస్తున్న విజిలెన్స్
- కెరమెరి మండలంలోనే అక్రమాలు అధికం
- దోషులపై క్రిమినల్ కేసులకు సమాయత్తం

9లో

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో అక్రమార్కులపై చర్యలు కానరావడం లేదు. పనుల్లో అక్రమాలు బయటపడి ఏళ్లు గడుస్తున్నా రికవరీ మాత్రం నత్తనడకన సాగుతోంది. గ్రామాల్లోని కూలీలకు వంద రోజులు పని కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మంజూరైన నిధులు పక్కదారి పట్టడంలో క్షేత్రస్థాయి సహాయకుల నుంచి అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వరకు అందరి పాత్ర ఉన్నట్టు తేలింది. సొమ్ము రికవరీ చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందని భావించిన ప్రభుత్వం విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. జిల్లాలో కెరమెరి మండలంలో అక్రమాలు అధికంగా జరిగాయని గుర్తించిన విజిలెన్స్ అధికారులు దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు. ప్రస్తుతం తొమ్మిదో విడత సామాజిక తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నందున వారంపది రోజుల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్)

రేషన్ డీలర్ల పరేషాన్

- సబ్సిడీ సరుకులు ఎత్తివేతతో కొత్త చిక్కులు
- ఇతర రాష్ట్రాల్లో డీలర్లకు జీత భత్యాల చెల్లింపులు
- అతితక్కువ కమిషన్‌తో కాలం వెళ్లదీస్తున్న డీలర్లు
- ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని వేడుకోలు

6లో



3లో

గిరిజన బాలికల పాఠశాలను తనిఖీ చేసిన డీటీడీఓ

- హెచ్‌డబ్ల్యూఓ సస్పెండ్
- ఏటీడబ్ల్యూఓ జీతం నిలిపివేత

హరితహారంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- డీఆర్‌డీఓ శంకర్
- బెజ్జూర్, చింతలమానెపల్లిల్లో నర్సరీల పరిశీలన



బెజ్జూరులో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ శంకర్

9లో

పత్తి రైతుల కష్టాలు..



బిందెతో నీళ్లు పోస్తున్న రైతు 6లో

ఇంటర్వ్యూ INTERVIEW

ఫిట్‌నెస్ లేని బస్సులు నడిపితే కఠిన చర్యలు

- కిష్టయ్య, మంచిర్యాల జిల్లా రవాణాశాఖ అధికారి



మంచిర్యాల రూరల్ : ఫిట్‌నెస్ లేకుండా బస్సులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల జిల్లా రవాణాశాఖ అధికారి కిష్టయ్య పేర్కొన్నారు. జిల్లాలో ఇంకా 53 బస్సులు ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకుంటామని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఆయన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : మైనర్లు వాహనాలు నడిపితే ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. వారు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. వాహన యజమానికిపై కేసులు నమోదు చేస్తాం.

ఆంధ్రజ్యోతి : మంచిర్యాల జిల్లాలో ఎన్ని వాహనాలు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి?

అధికారి : జిల్లాలో 369 బస్సులు ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయి. 53 బస్సులు ఫిట్ నెస్ చేయించుకోవాల్సి ఉంది. ఫిట్‌నెస్ లేకుండా వాహనాలు నడిపితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. అదేవిధంగా జరిమానాలు విధిస్తాం.

ఆంధ్రజ్యోతి : 2017 -18 ఆర్థిక సంవత్సరానికి జిల్లా రవాణా శాఖ కార్యాలయం రెవెన్యూ వివరాలు ఏమిటి?

అధికారి : 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.36.14 కోట్ల రెవెన్యూ రావాల్సి ఉంది. ఈ నెల చివరి వరకు 12 కోట్ల 91 లక్షలు రావాల్సి ఉండగా ప్రస్తుతం రూ.10కోట్ల 73 లక్షలు పలు రకాల సేవల ద్వారా జమ అయ్యాయి.

ఆంధ్రజ్యోతి : ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : ప్రధాన రహదారులపై తరచూ వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నాం. ఓవర్ లోడ్‌తో వెళ్లే వాహనాలను గుర్తించి జరిమానాలు విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల డ్రైవర్లకు ఎలాంటి అర్హతలు ఉండాలి?

అధికారి : స్కూల్ బస్సుల డ్రైవర్లకు 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. లైసెన్స్ కలిసి ఉండాలి. పూర్తిగా ఆరోగ్యవంతుడై ఉండాలి.

ఆంధ్రజ్యోతి : పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తీసుకెళ్తే ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను తీసుకెళ్తే కేసులు నమోదు చేస్తాం. జరిమానాలు కూడా విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : వాహన దారులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

అధికారి : వాహనదారులు చట్టప్రకారం నడుచుకోవాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి.

ఎస్సీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

● రూ. లక్ష మొదలు రూ.5 లక్షల దాకా రుణం ● ఈనెల 15వరకే గడువు



నస్పూర్: 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ రుణాల కోసం అర్హులైన యువతీయువకుల నుంచి అధికారులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇందుకు ఈనెల 15వ తేదీని గడువుగా విధించారు. చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు చేసేవారికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణం అందిస్తారు. ప్రభుత్వ సబ్సిడీ పోగా లబ్ధిదారుడు తన వాటా చెల్లించాల్సి ఉంటుంది. మంచిర్యాల జిల్లాలో 946 యూనిట్లకు రూ. 16.12 కోట్ల రుణాలివ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రూ. 11.25 కోట్లు భరించనున్నది. 80 శాతం సబ్సిడీ యూనిట్ విలువ రూ.లక్ష వరకు, 70 శాతం సబ్సిడీ యూనిట్ విలువ రూ. రెండు లక్షల వరకు, 60 శాతం సబ్సిడీ యూనిట్ విలువ రూ.5 లక్షల దాకా ఉన్నది.

దరఖాస్తు ఇలా..

లబ్ధిదారులు ఆధార్‌కార్డు, కుల, ఆదాయ, వాహన డ్రైవింగ్ లైసెన్స్, మండల అభివృద్ధి అధికారి (గ్రామమైతే), మున్సిపల్ కమిషనర్(పట్టణమైతే) ధ్రువీకరించిన పత్రాలను జతచేయాల్సి ఉంటుంది. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తారు. 21 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపువారు సబ్సిడీ రుణాలకు అర్హులు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు గ్రామీణులైతే వార్షికాదాయం లక్షన్నర, పట్టణవాసులైతే రూ.2 లక్షలలోపు ఉండాలి. దరఖాస్తు చేసిన తర్వాత గ్రామసభలో ఎంపిక చేసిన లబ్ధిదారులను ప్రశ్నించి, వారు చేయబోయే వ్యాపారం గురించి తెలుసుకుంటారు. అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. అక్కడి అధికారులు అర్హులుగా గుర్తించి పంపితే బ్యాంకుల నుంచి రుణం మంజూరవుతుంది.



మంచిర్యాల జిల్లాలో..

మంచిర్యాల జిల్లాలోని 18 మండలాలు, మూడు మున్సిపాలిటీల్లో 946 యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. భీమిని మండలానికి 16 యూనిట్లు, కన్నెపల్లికి 23 యూనిట్లు, వేమనపల్లికి 23 యూనిట్లు, నెన్నెలకు 32 యూనిట్లు, తాండూరుకు 35 యూనిట్లు, బెల్లంపల్లికి 36 యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. కాసిపేటకు 27 యూనిట్లు, జన్నారంకు 61 యూనిట్లు, దండేపల్లికి 44 యూనిట్లు, లక్సెట్టిపేటకు 51 యూనిట్లు, హాజీపూర్‌కు 38 యూనిట్లు, నస్పూర్‌కు 73 యూనిట్లు, మందమర్రికి 62 యూనిట్లు, జైపూర్‌కు 61 యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని నిర్ణయించారు. భీమారంనకు 22 యూనిట్లు, కోటపల్లికి 55 యూనిట్లు, చెన్నూర్‌కు 69 యూనిట్లు, మందమర్రి మున్సిపాలిటీకి 58 యూనిట్లు, మంచిర్యాల మున్సిపాలిటీకి 48 యూనిట్లు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి 71 యూనిట్లను మంజూరయ్యాయి. విలువ ఐదు లక్షల రూపాయల వరకు ఉన్నాయి.

అర్హులందరికీ రుణాలు

-సత్యవర్ధన్, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి



దరఖాస్తు చేసినవారిలో అర్హులందరికీ రుణాలు అందిస్తాం. గతేడాది యూనిట్లకు సంబంధించి చాలా వరకు బ్యాంకు లింకేజీలు కాలేదు. త్వరగా చేయమని బ్యాంకర్లను ఆదేశించాం. పేదలకు మాత్రమే రుణాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం.

లెక్కల్లోనే రుణాలు

-చంద్రగిరి నరేశ్, శ్రీరాంపూర్



అధికారుల లెక్కల్లోనే రుణాలు కనిపిస్తున్నాయి తప్ప గ్రౌండింగ్ కావడం లేదు. రుణాలు ఇతర కులస్థులకు అందుతున్నాయిగానీ అర్హులైన దళితులకు అందడం లేదు. బ్యాంకర్లు నానా కొర్రీలు పెడుతున్నారు. కాళ్లరిగేలా తిరిగినా ఫలితం కనిపించడం లేదు.

ఆధ్యాత్మికం

శ్రావణంలో దేవతార్చనతో ఎంతో పుణ్యఫలం..

- గోవర్ధన సంపత్‌స్వామి, శ్రీసత్యనారాయణస్వామి దేవాలయ అర్చకులు, గూడెం

దండేపల్లి: శ్రావణ మాసంలో దేవతార్చన ఎంతో శ్రేష్ఠమైనది. ఈ మాసంలో చేసిన పూజలు, వ్రతాలు వల్ల 365 రోజులు చేసిన పుణ్యఫలం దక్కుతుంది. శ్రావణ పాడ్యమి నుంచి అమావాస్య వరకు ప్రతిరోజు పండగే. 108 గ్రామ దేవతలు వీరికి సోదరుడైన పోతరాజును పూజించడం ఆషాడం, శ్రావణమాసంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఇందుల్లో శాస్త్రీయ కోణం దాగిఉంది. వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది.

కాబట్టి సంప్రదాయ పద్ధతిలో పూజలు చేస్తే వాటిని నుంచి విముక్తి పొందొచ్చు. ప్రతి గ్రామంలో శివాలయాలు, అంజనేయస్వామి ఆలయాలు, ఇతర ఆలయాలుంటాయి. సోమ, మంగళ, శనివారాలతో పాటు అన్ని రోజులు ఏదో ఒక్క దేవున్ని భక్తులు వారికి నచ్చిన దేవతామూర్తులను ప్రార్థించి పూజలు చేయడం విశేషం. ఈ శ్రావణమాసంలో జీవనది స్నానం, సూర్యోదయం కన్నా ముందే స్నానం చేయడం, దేవుళ్ల నామస్మరణ, పంచక్షరి చేస్తే పుణ్యఫలం ఉంటుంది. సంపాదనలో కొంత దానధర్మాలకు ఉపయోగించాలి, లేకుంటే ఏదో రూపంలో నష్టం వాటిల్లుతుంది. వివేకవంతులు దైవ నామస్మరణ జపం అర్చన అభిషేకాలు చేస్తూ తరిస్తారు. ఈ మాసంలో చేసిన దేవతార్చన పూజలు, అభిషేకాలు, వ్రతాలు ఏడాదంతా మంచి పుణ్య ఫలితం దక్కుతుంది.



Employee Voice

ఉద్యోగి వాయిస్

భాషాపండితులను అప్‌గ్రేడ్ చేయాలి

- షిండె హేమంత్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఆసిఫాబాద్ : భాషాపండితుల అప్‌గ్రేడ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భాషాపండితులు, వ్యాయమ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఇంకా ప్రక్రియ కార్యరూపం దాల్చక పోవడం శోచనీయం. తక్కువ వేతనంతో ఉన్నత పాఠశాలల్లో పని చేస్తూ స్కూల్ అసిస్టెంట్లకు సాటిగా ఫలితాలను తీసుకు వస్తున్న భాషా పండితులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం బాధాకరం. ద్వితీయ భాష హిందీలో ఉత్తీర్ణత మార్కులను 20నుంచి 35కు పెంచి హిందీ సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

● విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



మంచిర్యాల డీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

మంచిర్యాల టౌన్: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కోరుతూ ఆ శాఖ మంచిర్యాల డివిజన్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో సంఘం డివిజనల్ అధ్యక్షుడు బొమ్మ సత్తిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసమే కొంతమంది వ్యక్తులు కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారని ఆరోపించారు.

తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులను పోత్సహించి హైకోర్టులో పిటిషన్ వేయించారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 20,903 మంది పొట్టగొట్టేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్న చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించడానికి ముందుకు వస్తే కొందరు జీర్ణించుకోవడంలేదని ఆరోపించారు. ఈసందర్భంగా తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సంఘం నాయకులు దుండె కొండయ్య, ఎం నర్సయ్య, కె శంకర్‌రెడ్డి బి రాజన్న, కె గోవర్దన్, పూర్ణచందర్‌రావు, ఎం భాస్కర్‌తోపాటు పలువురు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ యూనిట్ తనిఖీ

● రికార్డులను పరిశీలించిన సౌత్‌జోన్ డీఐజీ

తాండూర్: బెల్లంపల్లి ఏరియాలోని సీఐఎస్ఎఫ్ మాదారం టౌన్‌షిప్ యూనిట్‌ను సౌత్‌జోన్ డీఐజీ హర్దీప్ సింగ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా యూనిట్ కార్యాలయం, రికార్డులను పరిశీలించారు. అందుతున్న సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆయన సిబ్బందికి సూచించారు. పోలీసులకు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ఆయన వెంట సీఐఎస్ఎఫ్ యూనిట్ కమాండెంట్ రఘువీర్ నారాయణ్, మాదారం యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్‌కె.మీనా, తదితరులు పాల్గొన్నారు.

కొడుకు మందలించాడని తండ్రి ఆత్మహత్య

లక్షెట్టిపేట: తన కుమారుడు మందలించాడనే కారణంతో తండ్రి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన ఘటన ఆ కుటుంబంలో విషాదం నింపింది. ఎస్సై సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం లక్షెట్టిపేట మండలంలోని చందారం గ్రామానికి చెందిన నల్లెల లింగయ్య(65) అనే వ్యక్తి ఈనెల 31న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈనెల 27న లింగయ్య తన భార్య, కుమారులతో కలిసి తిరుపతి దైవ దర్శనానికి వెళ్లాడు. ఇంటి వద్ద పోలంలో పోసిన వరినారు ఎండిపోతుందోననే కలవరంతో 28న కుటుంబంతో తగవులాడి చెప్పాపెట్టకుండా తిరుపతి నుంచి ఇంటికి బయలుదేరాడు. విషయం తెలియని కుటుంబ సభ్యులు లింగయ్య తప్పిపోయాడని తిరుమలలో ఫిర్యాదు చేశారు. 29న లింగయ్య తల్లి ఫోను ద్వారా మనువడికి తన తండ్రి ఇంటికి వచ్చాడని సమాచారం తెలిపింది. 30న మధ్యాహ్నం వరకు లింగయ్య కుమారుడు, భార్య ఇంటికి చేరుకున్నారు. 31న ఇలా ఎందుకు చేశావని కుమారుడు నరేశ్ తన తండ్రిని తీవ్రంగా మందలించగా మధ్యాహ్నం మద్యంతాగి లింగయ్య ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అదేరోజున సాయంత్రం 5గంటల ప్రాంతాన హన్మంతుపల్లి శివారులో ఓ చెట్టుకింద పడి ఉండడాన్ని చూసిన పరిసర ప్రాంతవాసులు కుమారుడికి సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకున్నారు. వెంటనే అంబులెన్స్‌లో లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే లింగయ్య మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. లింగయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతికి సంబంధించిన వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై

గుండెపోటుతో ఓరియంట్ కార్మికుడి మృతి

● వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

● బాధిత కుటుంబానికి ఉద్యోగం, 6లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కార్మికుల డిమాండ్

కాసిపేట: మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కంపెనీలో పర్మనెంట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న కొండారెడ్డి తరుణ్ కుమార్(31) మంగళవారం గుండెనొప్పి వస్తుందని కంపెనీ ఆసుపత్రికి వెళ్లాడు. వైద్యులు పరీక్షించకుండానే కొన్ని మాత్రలు ఇచ్చి పంపించారు. ఇంటికి వెళ్లిన తరువాత నొప్పి అధికం కావడంతో తిరిగి మళ్లీ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి సకాలంలో వైద్యం అందించకపోవడంతోనే కార్మికుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాలు ఆరోపించాయి. అలాగే కార్మికుల కుటుంబాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో కంపెనీ గేట్ ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 6లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఇతర అలవెన్సులు చెల్లించాలని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు, జడ్పీటీసీ రౌతు సత్తయ్య మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కంపెనీ యాజమాన్యంతో కార్మిక సంఘాల నాయకులు రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజయ్య, చర్చలు జరిపిన అనంతరం బాదితకుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని హామీ ఆవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు శంకర్, సతీష్, మల్లేష్, కనక రాజు, లక్ష్మణ్, కార్మిక సంఘం నాయకులు అన్నం కుమార్, బాపు, దేవాపూర్ సర్పంచ్ రొడ్డ రమేష్, కంపెనీ మేనేజర్, సిబ్బంది పర్సనల్ మేనేజర్ గుప్త, వీర గోపాల్, స్తానిక, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కంపెనీ గేటు ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

నిషేధిత గుట్కాలు పట్టివేత



స్వాధీనం చేసుకున్న గుట్కాలతో ఎస్సై

నెన్నెల: మండల కేంద్రంలో నిషేధిత గుట్కాలు, ఖైనీలు విక్రయిస్తున్న బెల్లంపల్లి వ్యాపారి కౌటారపు కృష్ణమూర్తిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు నెన్నెల ఎస్సై రమేశ్‌గౌడ్ తెలిపారు. మినీవ్యాన్‌లో నిషేధిత సరుకులను తరలిస్తూ అమ్మకాలు కొనసాగిస్తున్నాడని తెలిపారు. పక్కా సమాచారం ప్రకారం దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు. 8వేల విలువ కలిగిన గుట్కాలు, ఖైనీలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుట్కా అమ్మకాలను నియంత్రించేందుకు మండలంలోని అన్నిగ్రామాల్లో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. గుడుంబా తయారీదారులు, నిషేధిత సరుకుల అమ్మకందారులను ఉపేక్షించేందిలేదని పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

గిరిజన బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

● హెచ్‌డబ్ల్యూఓ సస్పెన్షన్

● ఏటీడబ్ల్యూఓ జీతం నిలిపివేత



విద్యార్థులను పరీక్షిస్తున్న డీటీడీఓ కృష్ణానాయక్

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలను మంగళవారం కుమరం భీం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కృష్ణానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా బాలికల వసతి గృహంలో హెచ్‌డబ్ల్యూఓ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు ఆరుగురు విద్యార్థులు జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతుండడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్‌డబ్ల్యూఓ బదురున్నీసా బేగం సస్పెండ్ చేశారు. అలాగే ఏటీడబ్ల్యూఓ శ్రీనివాస్ ఒక్క నెల వేతనం నిలిపివేసి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం, విద్యార్థుల పట్ల అజాగ్రత్తగా వ్యవహరించడంతోనే వారిపై చర్యలు తీసుకున్నామని, ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఇట్టి విషయంపై హెచ్‌డబ్ల్యూఓ బదురున్నీసాను వివరణ కోరగా తాను విద్యార్థుల హాజరును ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి కార్యాలయ పని నిమిత్తం వెళ్తున్నట్లు మినిట్స్‌బుక్‌లో రాసి ఏటీడబ్ల్యూఓ కార్యాలయంలో సమాధానం ఇచ్చి వెళ్లానని ఆమె తెలిపారు.

గడిచిన రెండు మూడు రోజుల నుంచి జ్వరం వస్తున్న విద్యార్థులను కూడా కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నానని, తనను సస్పెండ్ చేయడం అన్యాయమని ఆమె అన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

కాగజ్‌నగర్	9666395085	బెజ్జూరు	9440346914
కాగజ్‌నగర్ టౌన్	7989304350	చింతలమానేపల్లి	8374310141
కాగజ్‌నగర్ రూరల్	9985444423	కౌటాల	9440211194
సిర్పూర్(టి)	9985539180		

వర్గీకరణ చేపట్టాలని వినతిపత్రం

కాగజ్‌నగర్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం కాగజ్‌నగర్ తహసీల్దార్ రామ్మోహన్‌రావుకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇంఛార్జి గద్దల బానయ్య, రాష్ట్ర నాయకులు పిట్టల సత్యనారాయణ, నాయకులు కొండ్ర బ్రహ్మయ్య, బాల రమేష్ పాల్గొన్నారు.

● కొనసాగుతున్న రిలే దీక్షలు..

చింతలమానెపల్లి : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు అయిదో రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుల పోశం, శంకర్, రామయ్య, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

చింతలమానెపల్లి : భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తహసీల్దార్ ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని రెండు రోజులుగా చిత్తాం, శివపల్లి, దిందా, గూడెం, కోయపల్లి గ్రామాల్లో భూ సంబంధిత సమస్యలపై ఆరా తీశారు. విరాసత్‌కు సంబంధించి దరఖాస్తులు రావడంతో వాటిని పరిశీలించి 29 దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేశామన్నారు. ఇంకా ఎవరైనా భూ సంబందిత సమస్యలు, విరాసత్, పహానీ డిజిటల్ వంటి సమస్యలతో ఉంటే వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సంతోష్, సర్పంచ్ అశోక్‌రెడ్డి, రసూళ్లబాయి ఉన్నారు.

కమ్మర్‌గాంలో హరితహారం

బెజ్జూరు : పెంచికలపేట మండలంలోని కమ్మర్‌గాం గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పెంచికలపేట ఎస్సై ప్రభాకర్ హరితహారం మొక్కలను నాటారు. ప్రతి విద్యార్థి రెండు మొక్కల చొప్పున దత్తత తీసుకుని మొక్కలను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు మురళీ తదితరులు పాల్గొన్నారు.

రుద్రాపూర్ సర్పంచ్‌పై డీపీఓకు ఫిర్యాదు

బెజ్జూరు : చింతలమానెపల్లి మండలంలోని రుద్రాపూర్ సర్పంచ్ వందనపై మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్‌గౌడ్‌తో పాటు బెజ్జూరు ఎంపీడీవో తోటాజీకి ఫిర్యాదు చేసినట్లు వార్డు సభ్యులు కల్పన, సంతోష్, ఇస్తారి, మాయ, భూదేవి, గుర్లె మల్లేశ్ పేర్కొన్నారు. సర్పంచ్ వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తీర్మాణాలు చేస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఈ విషయంలో సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

కాగజ్‌నగర్ టౌన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్‌నగర్ ఆర్డీవో కారాలయంలో డిఏవో లింగమూర్తికి వినతిపత్రం సమర్పించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా విద్యారంగంలో మాత్రం సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలు చేయాలని, లక్ష ఉద్యోగాల భర్తీపై స్పష్టత ఇవ్వాలని, వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు కౌషిక్ భట్టాచార్య, ఉమ్మెర బాలకృష్ణ, చందన్ కుమార్ సింగ్, ప్రశాంత్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మున్సిపాల్టీకి కరెంటు కట్

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మున్సిపాల్టీకి కరెంటు సరఫరా నిలిపివేశారు. పెండింగ్ బకాయిలు రూ.1.10 కోట్ల చెల్లింపులు చేయాల్సి ఉంది. కొన్ని నెలలుగా ట్రాన్స్ కో అధికారులు బిల్లుల చెల్లింపులు చేయాలని పలుమార్లు నోటీసులు జారీ చేశారు. అయినా కూడా బిల్లులు చెల్లించలేదు. కరెంటు సరఫరా నిలిచి పోవటంతో వివిధ అవసరాల కోసం వచ్చే వారికి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి.

గ్రామాల్లో పోలీసుల తనిఖీలు

దహెగాం : దహెగాం మండలంలోని మారు మూల గ్రామాలైన గిరివెల్లి, కర్జీ, మొట్లగూడ తదితర గ్రామాల్లో మంగళవారం దహెగాం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో మారు మూల అటవీ ప్రాంత గ్రామాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

పర్మనెంట్ ఆశలు ఫలించేనా..?

● 15 ఏళ్ల నుంచి కమీషన్లపైనే విధులు ● ఎన్‌పీడీఎల్ శాఖలో పని చేస్తున్న బిల్లింగ్, కలెక్షన్ సిబ్బంది



కాగజ్‌నగర్: గత కొన్నేళ్ల నుంచి కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం పర్మనెంట్ చేసే ప్రక్రియకు తెరలేపింది. ఈ దిశగా వివిధ కార్యాలయాల్లో ఒక్కొక్క శాఖ నుంచి కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న వారిని పర్మనెంట్ చేసే ప్రక్రియ వేగవంతంగా నడుస్తోంది. తాజాగా విద్యుత్ సబ్ స్టేషన్లలో పని చేస్తున్న ఆపరేటర్లను పర్మనెంట్ చేస్తూ ఐదురోజుల క్రితం ఉత్తర్వులు జారీ అయిన విషయం తెలిసిందే. కాగా ఇదే శాఖలో 15 ఏళ్ల నుంచి కమీషన్ విధానంలో పని చేస్తున్న బిల్లింగ్, కలెక్షన్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అన్యాయం జరిగింది. వీరిని పర్మనెంట్ చేసేందుకు ఆ శాఖ ప్రతిపాదనలు చేసినప్పటికీ ప్రధానంగా వీరికి ఇఎస్ఐ, పీఎఫ్ లేక పోవటంతోనే పర్మనెంట్ ప్రక్రియకు బ్రేక్ పడింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 69 మంది పని చేస్తుండగా వీరికి కేవలం బిల్లింగ్, కలెక్షన్ వచ్చిన వాటి ఆధారంగా కాలం వెళ్లదీస్తున్నారు.

అన్ని శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ ప్రక్రియ నడుస్తోంది. అయితే ఎన్‌పీడీఎల్ పని చేస్తున్న బిల్లింగ్, కలెక్షన్ సిబ్బంది కూడా తమను పర్మనెంట్ చేయాలని ఉన్నతాధికారులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాలు కూడా అందజేశారు.

ఈ ప్రక్రియతో పర్మనెంట్ చేసేందుకు ప్రధానంగా ఇఎస్ఐ, ఇపీఎఫ్ ప్రక్రియ ప్రధానంగా అడ్డంకిగా మారింది. కమీషన్ల మీద పని చేస్తున్న త మకు ఇఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం లేనే లేదని, అలాంటప్పుడు తమకు పూర్తి స్థాయిలో అన్యాయం జరుగుతోందని పలువురు కాంట్రాక్టు కార్మికులు బాహాటంగానే పేర్కొంటున్నారు. తాము సంస్థను నమ్ముకొ ని 15ఏళ్ల నుంచి అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నామని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నా రు. కేవలం ఇఎస్ఐ, పీఎఫ్ లేక పోవటంతో తమకు అన్యాయం చేయటం ఎంత వరకు సమంజసమని సిబ్బంది పేర్కొంటున్నారు.

ఈ సంస్థను నమ్ముకొని అతి తక్కువ జీతంతో తాము పనిచేస్తున్నామని, తమతో వివిధ పోస్టుల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగంలో చేరిన వారికి ఇప్పుడు పర్మనెంట్ జరుగుతోందని, తమకు కాక పోవటంతో అంతా హైరాన పడుతున్నామని పేర్కొన్నారు. ఒక వైపు వయస్సు మీద పడుతోందని, ప్రత్యామ్నాయంగా మరో ఉపాధి చూసుకోలేమని పేర్కొంటున్నారు. తమకు వెంటనే పర్మనెంట్ అయ్యేట్టు తగిన చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

పర్మనెంట్ కోసం నిరీక్షిస్తున్నాం..



15 ఏళ్లుగా కలెక్షన్ ఉద్యోగిగా చేరాను. కాంట్రాక్టు పద్దతి పైన పని చేసే అందరికి పర్మినెంటు అవుతున్నాయి. మాకు మాత్రం కావటం లేదు. చాలా కష్టంగా ఉంది. పొద్దంతా బిల్లులు వసూలు చేసి పూర్తి స్థాయిలో లెక్కలు అప్పజెప్పుతున్నాం. తమకు కనీసం వేతనం లేకుండా ఉంది. కేవలం కమీషన్ మీదనే కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి. తమను కూడా పర్మనెంట్ చేయాలి.

-వెంకటేశ్వర్లు, కలెక్షన్ ఉద్యోగి, కాగజ్‌నగర్

● పర్మనెంట్ కోసం ప్రయత్నాలు..



విద్యుత్ శాఖలో పని చేస్తున్న స్పాట్ బిల్లింగ్, కలెక్షన్ సిబ్బందిని పర్మనెంట్ చేసేందుకు ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ తరుపున ప్రతిపాదనలు పంపించాం. కేవలం ఇఎస్ఐ, పీఎఫ్ లేక పోవటంతో అసలు సమస్య వచ్చింది. ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు.

-సతీష్, ఎన్‌పీడీసీఎల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

● ఆర్డీవో రమేష్ బాబు

కాగజ్‌నగర్ టౌన్ : ఓటు హక్కుపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని కాగజ్‌నగర్ ఆర్డీవో రమేష్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఓటు హక్కు అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు కలిగి ఉండడం ద్వారా ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలు, తదితర విషయాలను ఆయన విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు విధిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు ఫారం నెం.6 ద్వారా సంబంధిత బూత్ లెవల్ అధికారి లేదా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. యువతీ, యువకులు, విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యం అంశాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయాల్సి ఉందని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని,



ఓటు హక్కు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీవో

విద్యార్థులు ఓటు హక్కు వినియోగం, ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల అర్హత తదితర విషయాలపై తమకున్న అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ తహసీల్దార్ పనకంటి రామ్మోహన్ రావు, పిన్సిపాల్ చక్రపాణి, ఎంఆర్ఐ రాంలాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే గిరిజనుల అభివృద్ధి: దహెగాం ఎస్సై



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్సై

దహెగాం : విద్యతోనే గిరిజనులు అభివృద్ధి చెందుతారని దహెగాం ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని బొప్పురం, చంద్రపల్లి, దహెగాం గ్రామాలకు చెందిన ఎనిమిది మంది గిరిజన విద్యార్థులను కల్వాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. గిరిజన విద్యార్థులు చదువుకుని అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పనులకు తీసుకు వెళ్లకుండా పాఠశాలలకు పంపించాలని సూచించారు. ఆయన వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జయ్య ఉన్నారు.

ప్రతీ విద్యార్థి మొక్కలు నాటాలి

కౌటాల : ప్రతీ విద్యార్థి విధిగా మొక్కలు నాటాలని డీటీడీవో కృష్ణానాయక్ తెలిపారు. మండలంలోని మొగడ్‌దగడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటి ఆయన మాటాడారు. పూర్వీకులు మొక్కలు నాటటడం వల్ల నేడు వాటి ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. ప్రస్తుతం అడవులు అంతరించి పోవడంతో వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయని వర్షాలు కురియడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భీంరావు ఉన్నారు.

ఎంఈవో దుస్తుల పంపిణీ

బెజ్జూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం ఎంఈవో రమేష్‌బాబు విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం దుస్తులు అందజేస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దూగుంట రాజం, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు భానుప్రకాష్, శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

లింగాపూర్ పాఠశాలను సందర్శించిన డీఈవో

లింగాపూర్: మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆం గ్ల పాఠశాల పని తీరు భేష్‌గా ఉందని జిల్లా విద్యాశాఖాధికారి రఫీక్ అన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతి జిల్లా అనుబంధంలో ' ప్రైవేటుకు దీటుగా' అన్న శీర్షిక న కథనం ప్రచురితం కావడంతో డీఈఓ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారితో బోర్డుపై రా యించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సరిపడ లేక పోవడంతో తక్షణమే ఇద్దరు సీఆర్టీలను నియమిస్తామన్నా రు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. వీలైనంత తొందరగా మండలంలో కేజీబీవీ పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేని చోట వీవీలను నియమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప రీక్షల సహాయ కమిషనర్ ఉదయ్‌బాబు, ఎంఈవో సు ధాకర్, ప్రధానోపాధ్యాయుడు జితేందర్, సీఆర్పీ సం జీవ్, వీవీలు పాల్గొన్నారు.



లింగాపూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రఫీక్

● సిర్పూర్(యు)లో...

సిర్పూర్(యు): మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్‌ను డీఈఓ రఫీక్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించారు. వి ద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నా రు. పలు విషయాలు ప్రిన్సిపాల్ సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల తరగతులు ఇటీవలనే ప్రారంభించడం జరిగిందని ప్రిన్సిపాల్ డీఈఓకు వివరించా రు. పాఠశాలలో 240 మంది విద్యార్థులు ఉన్నారని, అదే విధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం త రగతులను మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యా బోధన పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్‌బాబు, ఎం ఈవో సుధాకర్, ప్రిన్సిపాల్ సతీష్ ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ఆసిఫాబాద్‌రూరల్: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కును మంగళవారం లబ్ధిదారుడికి ఎమ్మెల్యే కోవలక్ష్మి అందజేశారు. మండలంలోని ఎల్లారంకు చెందిన తిరుపతి అనారోగ్యనికి గురై ఆసుపత్రిలో చేరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహయనిధి కోసం ధరఖాస్తు చేసుకున్నారు. రూ.20 వేలు మంజూరు కాగా మంగళవారం బాధితుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమీటి ఛైర్మన్ గంధం శ్రీనివాస్ ఉన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

జైనూర్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెస్రం మోతీరాం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమం కోసం కోట్ల నిధులు కేటాయిస్తున్నప్పటికీ అవి వారి దరికి చేరడం లేదన్నారు. 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గెడెం గోపి చంద్ ఉన్నారు.

'రైతులకు పంట రుణాలు ఇవ్వాలి'

కెరమెరి :మండలంలోని రైతులకు స్థానిక దక్కన్ గ్రామీణ బ్యాంకులో రుణాలు ఇవ్వకుండా రైతులను బ్యాంకు చుట్టూ నెలల తరబడి తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నైతం రాజు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పట్టాలపై రుణాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ రుణాలు ఇవ్వడంలో బ్యాంకు అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. రైతులందరికి పట్టాపాసుపుస్తకాలు నెలల తరబడి బ్యాంకు చుట్టు తిరుగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కన్నీబాయి, ఆనంద్, సతీష్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : సీఐ

సిర్పూర్(యు): గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జైనూర్ సీఐ రవికుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు పోలీసులు మీ కోసం జనమైత్రిలో భాగంగా క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. మీ పోలీసులు మీ కోసం జనమైత్రిలో భాగంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎస్సై రామారావు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం వల్ల ఆరోగ్యవంతంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఆట పోటీలలో అందరు విద్యార్థులు పాల్గొనాలన్నారు. అదే విధంగా వారు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. చదువు ఆవశ్యకత గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలన్నారు. గ్రామాలలో చదువుపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వివరిస్తున్నామన్నారు. చదువుకునే పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, టెన్నికైట్ రింగులు తదితర క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఆంధ్రయ్య, ఉపాధ్యాయులు తులసీరాం, అరుణ, ఈశ్వర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న సీఐ, ఎస్సై

ఆదర్శ పాఠశాల సిబ్బంది ఆందోళన



పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న తాత్కాలిక సిబ్బంది

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది ఆందోళన చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జీవో 14ను అమలు చేయాలని, తమకు న్యాయం చేయాలనే డిమాండ్లతో వారు ఆందోళన చేపట్టారు. ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు.

తమకు వేతనాలు పెంచకుంటే ఆగస్టు 8 నుంచి విధులు బహిష్కరించనున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రిన్సిపాల్ వెంకటస్వామికి అందజేశారు. కార్యక్రమంలో తాత్కాలిక సిబ్బంది సతీష్‌కుమార్, హరీష్, ప్రవీణ్, ప్రభావతి, సుజాత, పద్మ, లావణ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కోసం భవన పరిశీలన



పోస్టుమెట్రిక్ పాఠశాల భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ పట్టణంలో 11వతేదీ నుంచి గిరిజన బాలికల గురుకుల డిగ్రీ కళాశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రస్తుతం పోస్టు మెట్రిక్ హాస్టల్ బాలికల భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం పోస్టు మెట్రిక్ భవనంలో సుమారు వంద మందికి పైగా విద్యార్థులు ఉంటున్నారు. అలాగే మరో రెండు చోట్ల స్థల పరిశీలన జరిపారు. ఈమె వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంధం శ్రీనివాస్, గిరిజన బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాజరాం, హెచ్‌ఎం శంకర్, గిరిజన సంఘం నాయకుడు సిడాం శంకర్, టీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మంచినీటి సదుపాయం కల్పించాలి

వాంకిడి: వాంకిడి మండలం ఖమన గ్రామపంచాయతీలోని సాలెగూడ గ్రామంలో ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు దీపక్‌ముండే కోరారు. గ్రామంలో ఉన్న చేతిపంపు చెడిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. సంబందిత అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామీణ మహిళలకు ఆధునిక వైద్య సేవలు

జైనూర్: గ్రామీణ మహిళలకు ఆధునిక వైద్య సేవలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఎంఎస్‌ఓబీజీవై డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో యూఎస్‌బీ ఆధునిక స్కానింగ్ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, హర్షిణిప్రియ, నరేష్, సాగర్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే

తిర్యాణి : ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని డీఎఫ్‌వో లక్ష్మణ్ రంజిత్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక అటవీ కార్యాలయంలో సెక్షన్ అధికారి కృష్ణాజీ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా తిర్యాణి అటవీ శాఖలో అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ రవీందర్‌గౌడ్, ఎఫ్‌ఆర్వో ఖలీలోద్దీన్, యూనియన్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్ఎస్ఓలు ప్రవీణ్‌నాయక్, ప్రవీణ్‌కుమార్, సూర్యరావుపాల్గొన్నారు.

బూర్గుడలో కప్పతల్లి ఆట

ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని బూర్గుడలో మంగళవారం వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు ఆడారు. బూర్గుడ గ్రామంలోని వీధుల గుండా రోకలికి కప్పను కట్టి నీళ్ల చల్లుకుంటూ ప్రదర్శన చేపట్టారు. కప్పతల్లి ఆడటంతో వర్షాలు పడుతాయన్న నమ్మకంతో గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పెర్కొన్నారు. బూర్గుడ సమీపంలోని భీమన్న ఆలయం వరకు వెళ్లి నీళ్ల పోశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

హమాలీల సమ్మె తాత్కాలిక వాయిదా

ఆసిఫాబాద్: హమాలీలు గత వారం రోజులుగా చేస్తున్న సమ్మె తాత్కాలికంగా వాయిదా వేశారు. మంగళవారం సివిల్ సప్లయి కమిషనర్ సీవీ ఆనంద్‌ను ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు, డిప్యూటి జనరల్ సెక్రటరీ బాలరాజు, సివిల్ సప్లయి సంఘం రాష్ట్ర కార్యదర్శి బాబుమీయా, ఏఐటీయూసీ నాయకులు బోగే ఉపేందర్, ఓదేలు కలిసి హమాలీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన కమిషనర్ తనకు మాసం రోజులు గడువు ఇవ్వాలని, సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తానన్నారు. దీంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వారు ప్రకటించారు.

విద్యార్థులకు మాక్ పోలింగ్



ఓటువేసే విధానం నేర్చుకుంటున్న విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్: ప్రభుత్వ మోడల్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఓటింగ్ విధానం, కౌంటింగ్, తదితర ఆంశాల గురించి తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగంటల వరకు మాక్ పోలింగ్ చేపట్టారు. విద్యార్థులు ఈ మాక్ పోలింగ్‌లో ఉత్సహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు శంకర్, ప్రవీణ్, రాకేష్‌లు ఎన్నికల ఆధికారులుగా వ్యవహరించారు.

పత్తి పంట కాపాడేందుకు రైతుల పాట్లు

- ఎండ్లబండ్లపై నీటిని తీసుకు వస్తున్న రైతులు
- బిందెలతో మొక్కలకు నీళ్లు పోస్తున్న వైనం



పత్తి పంట కోసం ఎడ్లబండిపై నీటిని తీసుకు వస్తున్న రైతు

కెరమెరి: వర్షాకాలం ఆరంభంలో తొలికరి వర్షాలు కురియడంతో సంతోష పడ్డ రైతులు. వర్షాలు సకాలంలో వర్షాలు కురియగా రైతులు తమ పంట చేనుల్లో పత్తి విత్తనాలు నాటారు. అయితే గత నెల రోజుల వరకు అడపాదడపా వర్షాలు కురియగా ఇరువై రోజులుగా వర్షాలు పడకపోవడంతో ఆందోళన పడ్డారు. దీంతో తాము వేసిన పత్తి పంట మొలకెత్తి వర్షాలులేక ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయి. దీంతో రైతులు ఎడ్లబండ్లపై డ్రమ్ములతో నీటిని తీసుకువచ్చి బిందెలతో పత్తి మొక్కలకు నీళ్లు పోస్తున్నారు. మంగళవారం కెరమెరి మండలంలోని గోయగాం, సావర్‌ఖేడ గ్రామాల్లో పలువురు రైతులు ఎడ్లబండిపై సమీప బోరుబావులు, వాగుల నుంచి నీటిని తీసుకువచ్చి పత్తి మొక్కలకు నీటిని పోస్తున్నారు. మరో నాలుగైదు రోజుల ఎండలు ఇలాగే ఉంటే పత్తి మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా నీటి సదుపాయం ఉన్న రైతులు స్ప్రింకర్ల ద్వారా పత్తి పంటకు నీటిని అందిస్తున్నారు.



కెరమెరిలో స్ప్రింకర్లతో పత్తి పంటకు నీరందిస్తున్న రైతు

రేషన్ పరేషాన్

- సబ్సిడీ సరుకుల ఎత్తివేతతో కొత్త చిక్కులు
- ఇతర రాష్ట్రాల్లో డీలర్లకు జీత భత్యాల చెల్లింపులు
- అతి తక్కువ కమీషన్‌తో కాలం వెళ్లదీస్తున్న డీలర్లు
- ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండు

కాగజ్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చే రేషన్ డీలర్ల పరిస్థితి అయోమయంగా మారింది. ఇందుకు ప్రధాన కారణంగా ప్రభుత్వం నిరుపేదలకు సబ్సిడీ కింద అందజేస్తున్న నిత్యవసర సరుకులను తగ్గించుకుంటూ వస్తోంది. అలాగే డీలర్లకు ఇచ్చే కమీషన్ కూడా క్రమేణా తగ్గుతుండటంతో చౌకధరల దుకాణం నడిపేందుకు కూడా కడు కష్టంగా మారింది.

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రతి డీలర్‌కు నెలకు 25వేల రూపాయల జీతం ఇస్తూ సబ్సిడీ సరుకులను పంపిణీ చేస్తోంది. తమకు కూడా జీత భత్యాలు చెల్లించే ప్రక్రియ చేపట్టాలని డీలర్లు డిమాండు చేస్తున్నారు. గతంలో 9 వివిధ రకాల సరుకులు పంపిణీ చేస్తుండగా ఇప్పుడు మాత్రం కేవలం మూడింటికి మాత్రమే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవటంతో రేషన్ డీలర్ల భవిష్యత్తు అయోమయంగా మారింది.

ఆందోళలనే శరణ్యం..

కొమురం భీం జిల్లాలో 275 మంది రేషన్ డీలర్లు ప్రతి నెల సబ్సిడీ సరుకులను పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం తాజాగా బియ్యం, కిరోసిన్ మాత్రమే సరఫరా చేస్తోంది. గతంలో బియ్యం, పప్పు, చక్కెరతో పాటు ఆరు రకాల సబ్సిడీ సరుకులను పంపిణీ చేశారు. గడిచిన ఏడాది నుంచి ఒక్కొక్క సరుకులను రద్దుచేస్తూ ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటుంది. దీంతో తమ భవిష్యత్తుపై పూర్తిగా అదనపు భారం పడుతోందని పలువురు డీలర్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఇస్తున్న క్వింటాకు 20రూపాయల కమీషన్ కూడా ఎటూ సరిపోవటంతో లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు తలకు మించినభారం పడుతోంది డీలర్లు బాహాటంగానే అంటున్నారు. ప్రధానంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే దుకాణ కిరాయి, హామాలీల ఖర్చులు కూడా వెళ్లటం లేదని వాపోతున్నారు. కేవలం బియ్యం, కిరోసిన్ మాత్రమే సరఫరా చేస్తుండగా తమకు భవిష్యత్తు ఏంటనీ? ఇందుకు ప్రత్యామ్నాయమార్గం చేపట్టాలని, వీలైతే ఆందోళన బాట పట్టి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహా తమకు నెలవారి జీతాల తెచ్చుకునేట్టు పోరాటాలు చేద్దామని నిర్ణయించుకున్నారు.



సరుకులను పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్ (ఫైల్ ఫోటో)

ఈదిశగా త్వరలోనే కార్యచరణ ప్రణాళిక కూడా రూపొందించేందుకు జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించేందుకు కూడా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే ఆందోళన బాట కార్యక్రమాలపైన్నే దృష్టి సారిస్తున్నారు. ఈ విషయంలో తమకు ప్రభుత్వం భవితకు భరోసా ఇచ్చేట్టు తగిన తీసుకోవాలని చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆందోళన బాటే శరణ్యం..

-రేగుంట కేశవ్ రావు, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు



రేషన్ డీలర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పూర్తిగా గతి తప్పి పోతున్నాయి. ప్రధానంగా 9 రకాల సరుకులు సరఫరా చేస్తుండగా ఇప్పుడు కేవలం మూడు సరుకులు మాత్రమే పంపిణీ చేస్తోంది. దీంతో తమకు కనీసం దుకాణా కిరాయి ఖర్చులు, హమాలీ, వర్కర్ ఖర్చులకు కూడా సరి పోవటం లేదు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో రేషన్ డీలర్లకు భద్రత కల్పిస్తున్నట్టు తెలంగాణలోనూ అదే తరహా జీత భత్యాల ప్రక్రియ చేపడితే బాగుటుంది. ప్రభుత్వ పథకాలు సక్రమంగా ప్రజలకు పంపిణీ చేస్తున్నప్పటికీ తమపై ఇంకా చిన్న చూపు చూస్తున్నారు. తమకు న్యాయం కోసం ఆందోళన బాటే శరణ్యం.

చాలా కష్టంగా ఉంది..

-కోనేరు శేషగిరి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి



రేషన్ డీలర్లకు కమీషన్ చాలా తక్కువగా వస్తోంది. అంతేకాకుండా సరుకుల్లో కోత విధించటంతో చౌక ధరల దుకాణాల నడుపటమే కష్టతరంగా మారింది. కనీసం గదుల అద్దె కూడా వెళ్లని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేట్టు తగిన చర్యలు తీసుకుంటున్నాం. అయినా కూడా తమ విషయంలో పూర్తిగా అన్యాయం జరుగుతోంది. ఈ విషయంలో వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుంది. లేకుంటే తమకు మరిన్ని కష్టాలు అవకాశాలున్నాయి.

విద్యార్థుల అభివృద్ధికి కృషి

- కౌటాల కేజీబీవీని సందర్శించిన రాష్ట్ర పరిశీలకుడు



బోధన, బోధనేతర సిబ్బందితో మాట్లాడుతున్న జయాకర్

కౌటాల: విద్యాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని కేజీబీవీ రాష్ట్ర పరిశీలకుడు జయాకర్ అన్నారు. కౌటాల మండల కేంద్రంలోని కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై వారిని పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీలో ఉన్న ప్రధాన సమస్యలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. విద్యా, భోజన విషయాలతో పాటు ఇంకా ఏమైన విషయాలు ఉన్నాయని అడిగారు. అవనసరమైన విషయాలపై పట్టింపుకుపోకుండా చదువుపై దృష్టి సారిస్తే అంతా మంచి జరుగుతుందని పేర్కొన్నారు. కౌటాల కేబీజీవీలో స్వచ్ఛమైన వాతావరణ ఉందని దీంతో సంతోషకరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని ఫోన్ నెంబర్‌ను విద్యార్థులకు ఇచ్చారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలు, రికార్డులు, వంట గదిని పరిశీలించారు. వంట గది వద్ద బురదమయంగా ఉండడంతో వెంటనే అక్కడ శుభ్రం చేయించాలని ఎంఈఓను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. గతంలో రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో బోధన, బోధనేతర సిబ్బందిని బదిలీ చేశామన్నారు. కౌటాలకు వచ్చిన వారు నేటి వరకు బాధ్యతలు చేపట్టలేదని, వారికి బుధవారం వరకు సమయం ఉందని ఇప్పటికే నోటీసులు అందజేశామని, బుధవారంలోగా బాధ్యతల్లో చేరకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రత్యామ్నాయంగా వేరే సిబ్బందిని ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆటంకం కలుగకుండా చూస్తామన్నారు. ఆయన వెంట ఆర్వీఎం అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ సోమయ్య, ఇన్‌చార్జి ప్రత్యేకాధికారిణి కవిత తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లిలో..

చింతలమానెపల్లి: మండల కేంద్రానికి నూతనంగా మంజూరైన కేజీబీవీ పాఠశాల భవనాన్ని కేజీబీవీ రాష్ట్ర పరిశీలకుడు జయాకర్ పరిశీలించారు. పాఠశాలల్లో ఉన్న వసతులు తదితర పరిసరాలు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. మరోవారం రోజుల్లో కేజీబీవీ పాఠశాలను ప్రారంభించాలని సూచించారు.

బెజ్జూరులో..

బెజ్జూరు: పెంచికలపేట మండలంలో నూతనంగా మంజూరైన కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ఏర్పాటు స్థలాన్ని మంగళవారం రాష్ట్ర పరిశీలకుడు జయాకర్, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్‌లు పరిశీలించారు. మండలంలోని చెడ్వాయి గ్రామంలోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉందని త్వరలో పాఠశాల ఏర్పాటు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, మూత్రశాలలను తక్షణమే ఏర్పాటుచేసి పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. ఎంఈఓ రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు చేయాలి



జేసీకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: జైనూర్ మండల కేంద్రంలో ట్రెజరీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్‌కు మంగళవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. జైనూర్ మండలంలో ట్రెజరీ కార్యలయం ఏర్పటయితే లింగాపూర్, సిర్పూర్(యూ), జైనూర్ మండలాల ఉద్యోగ ఉపాధ్యాయలకు మేలు జరుగుతుందన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క మానిక్‌రావు, జిల్లా కోశాధికారి కుడ్మెత బాదిరావు, జిల్లా కమీటి సభ్యులు సులేమాన్, సంజయ్‌కుమార్, తుకారాం, డి. రాజశేఖర్, జగన్నాథ్ రావు, బత్తూరి సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మున్నూరుకాపుల హక్కులు కాపాడాలి

● సాధికారత కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి ● మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజు

దండేపల్లి: మున్నూరుకాపుల హక్కులను కాపాడాలని మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ చామకూరి రాజు, కోకన్వీనర్ శ్రీపతి సురేష్‌కుమార్ కోరారు. మంగళవారం దండేపల్లి మండలం నర్సాపూర్‌లో మున్నూరుకాపు రక్షణయాత్రను వారు సంఘ నాయకులతో కలిసి ప్రారంభించారు. నర్సాపూర్‌లో ముందుగా టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దివంగత పురేళ్ల లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నర్సాపూర్ నుంచి మదాపూర్, మ్యాదరిపేట గుండా దండేపల్లి మీదుగా మంచిర్యాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.



దండేపల్లిలో మున్నూరు కాపు బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సంఘం నాయకులు

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు రైతు రక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ చామకూరి రాజు, కోకన్వీనర్ శ్రీపతి సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈనెల 16 వరకు రాష్ట్రంలో 31 జిల్లాల్లో మున్నూరుకాపు రక్షణ యాత్ర కొనసాగుతుందన్నారు. మున్నూరుకాపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పేద మున్నూరు కాపులకు ప్రభుత్వం మూడు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కోటి ఎకరాల్లో పంటలకు సరిపడ గిడ్డంగులు నిర్మించాలన్నారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక భూసార పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని, పంటల బీమా పథకం, సహకార వ్యవస్థను పటిష్ట పరిచి విత్తన చట్టం తీసుకురావాలన్నారు. బీసీలకు రూ.50 వేల కోట్లతో సబ్‌ప్లాన్ రూపొందించి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లాకు ప్రభుత్వ వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం మున్నూరు కాపులు ఉన్నారన్నారు. వీరి కోసం ప్రభుత్వం ప్రత్యేక కారొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీసీలకు 500 రెసిడెన్షియల్ పాఠశాలలు, వంద రెసిడెన్షియల్ డిగ్రీ బాలుర కళాశాలలు, మరో వంద మహిళా కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు, మిర్చి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మహిళ రైతులను ప్రత్యేకంగా ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, సుగుణాకర్, జిల్లా నాయకులు రాజారం, సత్యనారాయణ, శ్రీనివాస్, భూమేష్, సత్యం, నరేష్, రవి, శ్రీనివాస్, శివప్రసాద్, మండల నాయకులు మల్లేష్, కాంతరావు, హన్మండ్లు, శ్రీనివాస్, కమలాకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'సింగరేణిలో ఎస్టీ ఉద్యోగ నియామకాల్లో పరుగుపందెం తొలగించాలి'

మంచిర్యాల క్రైం: సింగరేణి ఎస్టీ ఉద్యోగ నియామకంలో పరుగు పందెం తొలగించి గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లకావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుమరంభీం జిల్లా నుంచి భద్రాద్రి జిల్లా వరకు అడవులలో విస్తరించి ఉన్న గిరిజనులకు సింగరేణి సంస్థలో దశాబ్దాలుగా నియామకాలు చేపట్టడం లేదన్నారు. జూలై 31న ఆ సంస్థ సీఎండీ 665 ఉద్యోగ నియామకాలను ప్రకటించారన్నారు. గతంలో అనేక మంది గిరిజనులు ఉద్యోగం కోసం పరుగు పందెంలో పాల్గొని మరణించిన దాఖలాలున్నాయి. సింగరేణి సంస్థలో పరుగు పందాలను రద్దు చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సింగరేణి నియామకాల్లో గిరిజనులకు రాత పరీక్ష నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడీ సీసీ బ్యాంకు డైరెక్టర్ రాజ్‌నాయక్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా నీలగిరి మొక్కల పంపిణీ

మంచిర్యాల క్రైం: మంచిర్యాల జిల్లాలోని రైతులకు నీలగిరి మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మంచిర్యాల డీఎఫ్ఓ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని రైతులు తమ బీడు భూములలో మొక్కలు నాటేందుకు ఆసక్తి గలవారు జిల్లా అటవీ శాఖ కార్యాలయం లేదా నర్సరీలలో గాని సంప్రదించాలన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల క్రైం: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆర్వీకర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో కనీస వసతులు కరువయ్యాయన్నారు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలలో తనిఖీలు నిర్వహించి వసతులు లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రెడ్డి చరణ్, విజయ్, చందు, సాయికుమార్, తరుణ్, తదితరులు ఉన్నారు.

'చివరి ఆయకట్టు వరకు నీరందించాలి'

మంచిర్యాల టౌన్: గూడెం ఎత్తిపోతలు, కడెం ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టయిన మంచిర్యాల మండలం వరకు మొదటి పంటకు నీరందించాలని జలసాధన సమితి జిల్లా అధ్యక్షుడు నైనాల గోవర్దన్, ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంటలకు నాట్లు వేసే సమయం మించిపోతున్నప్పటికీ ఎల్లంపల్లి, కడెం ప్రాజెక్టుల నుంచి నీరు ఇతర జిల్లాలైన సిద్దిపేట, మెదక్, కరీంనగర్, హైద్రాబాద్‌లకు తరలించడంలో శ్రద్ధ చూపిస్తున్నారని ఆరోపించారు. స్థానిక రైతాంగానికి సకాలంలో నీరందించడంలో లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గోదావరి, పెనుగంగ, ప్రాణహిత, నైన్, వార్ధా నదుల నీటిని కాళేశ్వరం ద్వారా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. కడెం ఆయకట్టు చివరి వరకు ఉన్నటువంటి కాలువలు, తూములు శిథిలమయ్యై పొలాలకు నీరు అందించలేని దుస్థితిలో ఉన్నాయన్నారు. దశాబ్దాలుగా కాలువల మరమ్మతుల గురించి అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే కాలువల మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, ఉపాధ్యక్షులు ఏనుగు భూపతిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జల సాధన సమితి నాయకులు

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి

దండేపల్లి: సీపీఎస్ విధానం అంతం అయ్యేంత వరకు అలుపెరగని పోరాటం చేస్తామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ దండేపల్లిలో మంగళవారం సంఘం నాయకులతో కలిసి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు నూతనంగా అమలు చేస్తున్న సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ తర్వాత ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈ విధానంలో ఉద్యోగుల ఖాతాలో జమ అయిన మొత్తం నుంచి పిల్లల చదువులకు, గృహ అవసరాలకు కాని రుణం తీసుకునే సదుపాయం లేదన్నారు. ఒకవేళ సదరు ఉద్యోగి సర్వీస్ మధ్యలో మృతిచెందితే ఆ కుటుంబానికి ఆర్థిక పరమైన ఎటువంటి ప్రయోజనాలు, పింఛన్ సభ్యులకు అందే అవకాశం లేదన్నారు. ఈ విధానం వల్ల పదవీ విరమణ తర్వాత ఉద్యోగి జీవితం దయనీయం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోళి మనోహర్, ఎంఈవో రాజయ్య, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శు అన్నం సత్యనారాయణ, కుంచె కిషన్, నాయకులు అర్చన, మనోహర్, సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణగౌడ్, వినోద్, నరేందర్, శాలిని, రాజేశ్వరీ, రమేష్ ఉన్నారు.



దండేపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పీఆర్టీయూ నాయకులు

'నిర్దేశించిన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలి'

మందమర్రి: ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అందరూ కృషి చేయాలని మందమర్రి ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి గాను 48.6 లక్షల టన్నులు నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 12 లక్షల 61 వేల ఉత్పత్తి సాధించాల్సి ఉండగా 7 లక్షల 94 వేలు మాత్రమే సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటూ జీఎం వెంకటేశ్వర్లు, కేకే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రాంమూర్తి పాల్గొన్నారు.

'ఏఎంఆర్' చేతికి తాడిచర్ల బొగ్గుబ్లాక్-1

● 25 ఏళ్లు బొగ్గు, ఓబీ తీసేలా ఒప్పందం ● తొలిసారి రాష్ట్రంలో బొగ్గు వెలికితీతలో ప్రైవేట్ కంపెనీ

యైటింక్లయిన్‌కాలనీ: భూపాలపల్లి జిల్లా తాడిచర్ల బొగ్గు బ్లాక్-1ను ఏఎంఆర్ అనే ప్రైవేట్ కంపెనీ ఇటీవల దక్కించుకున్నది. గతంలోనే ఏఎంఆర్‌కు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నా నెలరోజుల క్రితం ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ పూర్తయింది. నిజాం రాష్ట్రం మొదలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణ వరకు రాష్ట్ర పరిధిలోని బొగ్గు నిక్షేపాలను ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి మాత్రమే వెలికితీసింది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ప్రైవేట్ కంపెనీలు బొగ్గు బ్లాక్‌లను దక్కించుకున్నా, మన రాష్ట్రంలో మాత్రం ఇదే మొదటిసారి. సింగరేణిలో ఓబీ వెలికితీత పనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ జెన్‌కో 25 ఏళ్ల పాటు ఓబీతో పాటు బొగ్గును వెలికితీసేలా టెండర్ అప్పగించింది. 25 ఏళ్ల పాటు తాడిచర్ల బొగ్గు బ్లాక్‌లో ఓబీ, బొగ్గును ఏఎంఆర్ కంపెనీ వెలికితీయనున్నది. మూడు నెలల్లో పనులను ప్రారంభించేలా ఇప్పటికే ఏఎంఆర్ కంపెనీ సన్నద్ధం అవుతున్నది.

ఏఎంఆర్‌కు అప్పగించిన తాడిచర్ల ఈబ్లాక్-1లో 4.75 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్నాయి. 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం చెల్పూర్‌లోని కేటీపీపీ-2కు ప్రాజెక్టుకు బొగ్గును సరఫరా చేసేందుకు జెన్‌కోకు అప్పగించింది. కేటీపీపీలో 600 మెగావాట్ల ఉత్పత్తి కొత్తగా ప్రారంభం కావడంతో 2017 జనవరి నుంచే బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావాల్సి ఉన్నా భూసేకరణ ఆలస్యం కావడంతో పనులు ప్రారంభం కాలేదు. 2007లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాడిచెర్ల బ్లాక్-1ను పీఎల్‌ఆర్ కంపెనీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేయడంతో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నది. తాడిచెర్ల బొగ్గు బ్లాక్-1ను జెన్‌కో యాజమాన్యంగా ఉంటూ కోల్ ఆపరేషన్ మాత్రం సింగరేణి చేపట్టేలా 2010 ఫిబ్రవరి 10న ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తాడిచర్ల-1 బ్లాక్ ప్రైవేట్ కంపెనీ చేతుల్లోకి వెళ్లింది.

సింగరేణిని విదేశాలకు విస్తరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఉన్న బొగ్గు బ్లాక్‌ను ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టింది. తెలంగాణ ఏర్పడ్డాక సింగరేణిని మరింత బలోపేతం చేసేలా విదేశాల్లో సైతం బొగ్గు గనులను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తాడిచెర్ల-1 బ్లాక్‌ను అపార అనుభవం ఉన్న సింగరేణికి అప్పగించి ఉంటే సంస్థ బలోపేతం అయ్యేది. భారీ సంఖ్యలో కోల్‌బెల్ట్ యువతకు ఉపాధి దొరికేది. రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడంతో జెన్‌కో ప్రైవేట్ కంపెనీకి అప్పగించింది.

● అదేబాటలో తాడిచర్ల బ్లాక్-2..?

జెన్‌కోకు కేటాయించిన బ్లాక్-1ను ప్రైవేట్ కంపెనీకి అప్పగించగా, సింగరేణికి కేటాయించిన బ్లాక్-2పై ఆసక్తి నెలకొన్నది. తాడిచెర్ల బ్లాక్-2లో 434.14మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉండగా వీటిలో 238.45 మిలియన్ టన్నులు తీయడానికి అనువుగా ఉన్నవి. తాడిచెర్ల రెండు బ్లాక్‌లలో జియాలాజికల్ కండిషన్స్ దృష్ట్యా బొగ్గు తీయలేమని సింగరేణి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసింది.

ఈరిపోర్టును ఆధారంగా చేసుకునే బ్లాక్-1ను ఏఎంఆర్‌కు అప్పగించారు. సింగరేణికి కేటాయించిన బ్లాక్-2ను కూడా ప్రైవేట్ కంపెనీకి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. బ్లాక్-2 పనుల నిర్వహణకు యాజమాన్యం ఈఏడాది మార్చిలో గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. మే నెలలో టెండర్లు ఓపెన్ చేయాల్సి ఉండగా రాజకీయ పక్షాలు, సింగరేణి కార్మిక సంఘాలు ఆందోళనలతో ప్రక్రియ నిలిచిపోయింది. బ్లాక్-2ను సైతం ప్రైవేట్ కంపెనీకే అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

'ఆర్కే-7లో మ్యాన్‌రైడింగ్ పనులు త్వరలో పూర్తి'



పదవీ విరమణ పొందిన కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కే-7గనిలో మ్యాన్‌రైడింగ్ పనులను త్వరలోనే పూర్తి చేసి కార్మికులకు అందుబాటులోకి తెస్తామని గని ఇన్‌చార్జి మేనేజర్ లింగమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఆర్కే-7గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన మొగిలి చంద్రయ్య, తాత రాయమల్లు, నలవెల్లి లచ్చు, బోడకుంట శంకరయ్య, సాంబశివరావులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మ్యాన్‌రైడింగ్ పనులు పూర్తి చేసేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామని, దీనికి ఉద్యోగులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సంపత్, వెంకటేష్, రవీంద్ర, జగదీశ్వర్‌రావు, ఫిట్ కార్యదర్శి నోముల మొండయ్య పాల్గొన్నారు.

ఉత్పత్తిలో14.88 శాతం వృద్ధి

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: సింగరేణి సంస్థ జూలై నెలలో 44 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి గత ఏడాది కన్నా 14.88 శాతం వృద్ధిని నమోదు చేసి రికార్డు సృష్టించిందని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ మంగళవారం ఇక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. బొగ్గు రవాణా 48.5 లక్షల టన్నులు చేసి గత ఏడాది కన్నా 21.86 శాతం వృద్ధిని సాధించడం జరిగిందన్నారు. ఓవర్ బర్డన్ (మట్టి) తొలగింపులో గత ఏడాది జూలై నెలలో 169.9 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యం సాధించగా ఈ సంవత్సరం జూలైలో 279.3 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించామన్నారు. ఇది గత ఏడాదిపై 31.07 శాతం ఎక్కువ అని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు గడిచిన నాలుగు నెలల కాలంలో ఉత్పత్తి, రవాణా, మట్టి తొలగింపులో సింగరేణి సంస్థ మంచి ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఉత్పత్తిలో 4.5 శాతం, బొగ్గు రవాణాలో 13 శాతం, మట్టి తొలగింపులో 31 శాతం వృద్ధిని సాధించడం జరిగిందన్నారు. మెరుగైన రీతిలో లక్ష్యాలు సాధిస్తూ సంస్థ ముందుకు వెళ్లడం పట్ల శ్రీధర్ హర్షం వ్యక్తం చేస్తూ కార్మికులకు, అధికారులకు అభినందనలు తెలపారు. ఇదే విధంగా ఈ ఏడాది నిర్దేశించిన 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జీఎం(సేఫ్టీ) శ్రీనివాస్‌కు సన్మానం

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్ బెల్లంపల్లి రీజియన్ జీఎం(సేఫ్టీ)గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన బల్లారి శ్రీనివాస్ తొలిసారిగా శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6గనిని సందర్శించిన సందర్భంగా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జీఎం సేఫ్టీ శ్రీనివాస్‌ను గని మేనేజర్ సత్యనారాయణ, ఏజెంట్ మధుసూదన్, టీబీజీకేఎస్ కార్యదర్శులు పానుగంటి సత్తయ్య, మేడారం సత్తయ్య, బాపు, మల్లేష్ తదితరులు ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

'శ్రీరాంపూర్ ఏరియాలో 98 శాతం ఉత్పత్తి'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని గనుల్లో జులై 31నాటికి 98శాతం ఉత్పత్తి సాధించామని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏరియాలోని భూగర్భ గనుల్లో వంద శాతం ఉత్పత్తి సాధించగా, ఓసీపీలో 96శాతం సాధించామన్నారు.

'బెల్లంపల్లి ఏరియాలో 115 శాతం ఉత్పత్తి'

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా బొగ్గుగనుల ద్వారా జులై నెలలో 115 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ రవిశంకర్ తెలిపారు.

ఆర్‌జీ-1లో 108శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని: సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో 2017-18 ఆర్థిక సంవత్సరం జూలై నెలలో 108శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్టు ఆర్‌జీ-1 జీఎం వీ విజయపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ నుంచి నాలుగు నెలల కాలంలో 104శాతం సాధించామని పేర్కొన్నారు. 4,67,600 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 5,05,391 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు.

మెరుగైన వేతన ఒప్పందానికి కృషి

● హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంఎస్‌లో చేరుతున్న కార్మికులు

బెల్లంపల్లి టౌన్: రాంచిలో ఈ నెల 17,18 తేదీల్లో జరిగే జేబీసీసీఐ సమావేశాల్లో మెరుగైన వేతన ఒప్పందం సాధించేందుకు హెచ్‌ఎంఎస్ కృషి చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగని ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వివిధ యూనిట్‌లకు చెందిన 50 మంది, నాయకులు హెచ్‌ఎంఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను టీబీజీకేఎస్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. టీబీజీకేఎస్ చేతగానితనంతోనే వారసత్వ ఉద్యోగాలు పోయాయని ఆరోపించారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు 40వేల రూపాయలు చెల్లిస్తే రూ.8 లక్షల విలువ గల ఇన్సూరెన్సు ద్వారా వైద్య సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కోల్ ఇండియాలోని సీఐఎల్‌లో అమలుపరుస్తున్నారని తెలిపారు. జాతీయ కార్మిక సంఘాలైన ఐఎన్‌టీయూసీ, సీఐటీయూసీ, ఏఐటీయూసీలను కలుపుకొని జేబీసీసీఐ సమావేశంలో మెరుగైన ఒప్పందం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని కానీ రాజ్యాంగా విరుద్ధమైన అంశాలు చేర్చి ఉద్యోగాల కోసం ఎంతో కృషి చేస్తున్నామని చెప్పడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ బెల్లంపల్లి రీజియన్ ఉపాధ్యక్షుడు మనిరాంసింగ్, సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీవన్ జోయెల్, నాయకులు ఎండీ ఒజియార్, వినయ్‌కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, శంకరయ్య పాల్గొన్నారు.

'అధిక పని భారం మోపుతున్న యాజమాన్యం'

శ్రీరాంపూర్: ఎల్‌డీఎల్ యంత్రాలపై సరైన మ్యాన్ పవర్ ఇవ్వక యాజమాన్యం అధిక పని భారం మోపుతోందని హెచ్‌ఎంఎస్ ఏరియా కార్యదర్శి తిరుపతిగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-5సివిల్ కార్యాలయం గేట్ మీటింగ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. 190హెచ్‌పీ పంపులు పర్మినెంట్ టెండాల్స్‌తో కాకుండా కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తున్నారని అన్నారు. కార్మికుల క్వార్టర్లు, ఇతర సమస్యలపై సూపర్‌వైజర్లు, అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కార్యాలయం చుట్టు తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై యాజమాన్యం స్పందించాలన్నారు. సివిల్ డిపార్టుమెంట్‌లో పది సంవత్సరాల నుంచి చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీతాల విషయంలో ఎలాంటి పురోగతి లేదన్నారు. ఈ సమస్యపై యాజమాన్యం స్పందించకుంటే హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా, ఫిట్ కార్యదర్శులు బిక్షపతి, అశోక్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

84 శాతం పీఎల్‌ఎఫ్‌తో ముందుకు పోతున్న ఎస్‌టీపీపీ

(ఆంధ్రజ్యోతి- మంచిర్యాల)

రాష్ట్ర అవసరాలు తీర్చడంలో సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు (ఎస్‌టీపీపీ) తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం గడిచిన నాలుగు నెలల్లో రెండు యూనిట్ల సగటు పీఎల్‌ఎఫ్ (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్) 84 శాతం ఉండడం విశేషం. ప్రాజెక్టులో గల రెండు 600 మెగావాట్ల ప్లాంటుల నుంచి ఇప్పటి వరకు 7,172 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కాగా 6,680 మిలియన్ యూనిట్లను గజ్వేల్‌లోని పవర్‌గ్రిడ్‌కు అందించడం జరిగింది. తద్వారా రాష్ట్రం తీసుకున్న నిరంతరాయ విద్యుత్ సరఫరాకు సింగరేణి తన వంతు చేయూతనందించినట్లు అయ్యింది.



2016 ఏప్రిల్ నెలలో యూనిట్-1 పీఎల్‌ఎఫ్‌ను సాధించగా మే నెలలో యూనిట్-2 వంద శాతం పీఎల్‌ఎఫ్‌ను సాధించడం జరిగింది. నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సంస్థ ఉత్పత్తి చేస్తోంది. ఇందు కోసం కృషి చేస్తున్న ఉద్యోగులందరికీ సింగరేణి సీఎండీ శ్రీధర్ అభినందనలు తెలిపారు.

ఉపాధిహామీ రిక'వర్రీ'

(ఆంధ్రజ్యోతి, ఆసిఫాబాద్) :

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో అక్రమాలు నిగ్గుతేలి ఏళ్లు గడుస్తున్నా రికవరీ మాత్రం నత్తనడకన సాగుతోంది. 2006లో ప్రారంభమైన ఈ బృహత్తర ఉపాధి పథకానికి సంబంధించి 2007 నుంచే అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటుచేసి తనిఖీలకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి అక్రమాలను నిగ్గుతేల్చడం మొదలుపెట్టారు. నిగ్గు తేలిన రుణాల రికవరీ నేటివరకు అంతటా అస్తవ్యస్త పరిస్థితి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు గల్లంతు అయిన ఈ వ్యవహారంలో ఫీల్డ్ అసిస్టెంట్ మొదలుకుని ఏపీవోల వరకు బాధ్యులుగా తేలినప్పటికీ ఇంతవరకు వారి ఆట కట్టించడంలో యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయలేక పోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న కేసులు, రికవరీలే చక్కటి ఉదాహరణగా చెప్పొచ్చు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనుల్లో అక్రమాలను నిరోధించడం కోసం సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా ఆచరణలో అవి కూడా అవినీతి కూపంలో కూరుకు పోయాయన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. దీంతో రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు కూడా కంటి తుడుపు చర్యగా గ్రామ సభలు నిర్వహించి సామాజిక తనిఖీలు తూతు మంత్రంగా జరిపి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలూ వినిపిస్తున్నాయి.



కౌటాలలో ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు(ఫైల్)

తిలాపాపం తలా పిడికెడు..

కూలీలకు 100రోజుల పని కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టడంలో క్షేత్రస్థాయి సహాయకులు మొదలుకుని జిల్లాస్థాయిలో అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వరకు అందరి పాత్ర ఉన్నట్లు విధితమవుతోంది.

కుమరం భీం జిల్లాకు సంబంధించి 2007 నుంచి ఇప్పటి వరకు జరిగిన మొత్తం ఎనిమిది సామాజిక తనిఖీల్లో 1447 అవకతవకలను గుర్తించారు. ఇందుకు సంబంధించి 172 గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సహాయకుల(ఫీల్డ్ అసిస్టెంట్లు) పాత్రే ఈ గోల్‌మాల్ వ్యవహారంలో ప్రముఖంగా కనిపిస్తోంది. ఈ వ్యవహారంలో మొత్తం 256 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, 93 మంది సాంకేతిక సహాయకులు, 11 మంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు, 13మంది అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్లు, 28మంది కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. వీరు మొత్తం 2007 నుంచి 2016 వరకు రూ.1,17,37,326లు స్వాహా చేసినట్లు సామాజిక తనిఖీల్లో నిగ్గుతేల్చారు. ఇందులో ఇప్పటి వరకు రూ.32,65,136లు తిరిగి వసూలు చేయగా ఇంకా రూ.77,27,328 మొత్తాన్ని రికవరీ చేయాల్సి ఉంది. ఈ గణంకాలన్ని కూడా ఉమ్మడి జిల్లాలో గుర్తించిన కేసులకు సంబంధించినవి. కాగా 2016 అక్టోబర్ 11 తరువాత కొత్త జిల్లాలను మనుగడలోకి రావడంతో కుమరం భీం జిల్లాకు సంబంధించి రికవరీ చేసిన రూ.32 లక్షల్లో జిల్లా ఏర్పడిన తరువాత గడిచిన నాలుగు నెలల్లో రూ.7 లక్షలు రికవరీ చేసినట్లు చెబుతున్నారు. అంతకు ముందు విజిలెన్స్ విభాగం లేకపోవడంతో రికవరీల శాతం స్వల్పంగా ఉందని అధికారులు మాటలను బట్టి అర్థమవుతోంది. ప్రస్తుతం ప్రత్యేకంగా విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడంతో సంబంధిత అధికారులు పాత దస్త్రాల దుమ్ము దులిపి అక్రమాలకు పాల్పడినవారి భరతం పట్టేందుకు పావులు కదుపుతున్నారు. అయితే సాంకేతికంగా అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని గుర్తించడంలో కొన్ని ఇబ్బందులు కూడా ఎదురవుతున్నట్లు చెబుతున్నారు.

ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడిన సిబ్బంది కేసులకు సంబందించి రికవరీలు చేయడం తలనొప్పిగా తయారైందని తెలుస్తోంది. ప్రస్తుతం అప్పట్లో పని చేసిన సిబ్బంది అనుపాన్పులు కనుక్కోవడానికి చాలా సమయం పడుతున్నట్లు చెబుతున్నారు. అదీ కాకుండా ఇందులో చాలా మంది ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెండ్ కావడమోలేక ఉద్యోగం మానివేయడమో జరిగిందని వారికి సంబంధించిన ఆచూకీ కనుక్కొని రికవరీ చేయడం అంతా ఆశామాషీ కాదని చెబుతున్నారు.

క్రిమినల్ కేసులకు రంగం సిద్ధం..

2007 నుంచి 2016 వరకు ఎనిమిది విడతలుగా నిర్వహించిన సామాజిక తనిఖీల్లో వెలుగు చూసిన అక్రమాలకు సంబంధించి రికవరీకి సహకరించని సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు విశ్వనీయంగా తెలిసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు రూ.4.50 కోట్లకుపైగా ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు నిగ్గుతేలడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధిత సిబ్బందికి తాకీదులిచ్చింది. ఇందులో కొంతమంది రికవరీకి అంగీకరించక మరికొంత మంది అప్పీల్‌కు వెళ్లారు. అయితే అక్కడ కూడా వారి అక్రమాలు నిజమేనని తేలడంతో దుర్వినియోగం అయిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశించారు. అయితే ఇప్పటి వరకు స్పందించని సదరు అక్రమార్కులకు గట్టిగా బుద్ధి చెప్పే దిశగా అధికారులు క్రిమినల్ చర్యలకు రంగం సిద్దం చేస్తున్నారు.

కుమరం భీం జిల్లాలో ప్రధానంగా అయిదు కేసులకు సంబంధించి అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకొని త్వరలోనే క్రిమినల్ కేసులు నమోదు చేయించే దిశగా కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కెరమెరి మండలానికి చెందిన కేసులే ఉన్నట్లు విశ్వనీయంగా తెలిసింది. పెద్దమొత్తంలో దుర్వినియోగమైన ఈ కేసులకు సంబంధించి ఐదుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు, వారికి సహకరించిన ఏపీఓల వరకు అందరిపైన కేసులు నమోదు చేయాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అత్యధికంగా రూ.5.51 లక్షలు, రూ.2.95 లక్షలు, రూ.1.73 లక్షలు, రూ.1.71 లక్షలు, రూ.1.08 లక్షల చొప్పున పెద్ద మొత్తంలో రికవరీ కావాల్సి ఉన్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తొమ్మిదో విడత సామాజిక తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నందున వారం పది రోజుల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మొండి బకాయిలకు క్రిమినల్ కేసులే పరిష్కారం

- శంకర్, డీఆర్‌డీఓ, కుమరం భీం జిల్లా



ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకున్న అవకతవకలకు సంబంధించి జిల్లాలో కొన్ని మొండి కేసులు ఉన్నాయని రికవరీ కోసం ఎన్నిసార్లు ప్రయత్నించినా స్పందించనందున త్వరలోనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబోతున్నాం. ఇందుకు సంబంధించి కసరత్తు పూర్తి చేశాం. మరో వారం పది రోజులు గడువు ఇచ్చినప్పటికీ పరిష్కరించుకోకపోతే క్రిమినల్ కేసులు మినహా మాకు వేరే గత్యంతరం లేదు. ప్రస్తుతం ఈ తరహా మరిన్ని కేసులకు సంబంధించి వివరాలను మదింపు వేస్తున్నాం.

హరితహారంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు : డీఆర్‌డీవో


చింతలమానెపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

బెజ్జూరు : రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని హరితహారం పథకంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఓ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ముంజంపల్లి, మర్తిడి, బెజ్జూరు, పెంచికలపేట గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో సగం వరకు మొక్కలు ఎండిపోవడంతో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హరితహారం నర్సరీల పెంపకంలో అధికారుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యం వ్యవహరించడంపై ఆయన మండి పడ్డారు. ఈ విషయంలో పూర్తి సమగ్ర విచారణ జరిపి బాధ్యులతో నిధుల రికవరీతో పాటు కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట ఎంపీడీవో తోటాజీ, ఏపీవో షాకీర్ ఉస్మాన్, ఏపీఎం సురేష్, సిబ్బంది ఉన్నారు.

చింతలమానెపల్లి : మండలంలోని హరితహారంలో భాగంగా మొక్కలు పెంచేందుకు చేపడుతున్న బాబాపూర్ గ్రామంలోని నర్సరీని మంగళవారం డీఆర్‌డీవో శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను పెంచేందుకు విత్తనాలను నాటాలని, మొక్కల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని వాటిని సంరక్షించాలన్నారు. చింతలమానెపల్లి ఎఫ్ఏ గోపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు రావడంతో అతన్ని సస్పెండ్ చేయాలని ఏపీఓ పూర్ణిమకు సూచించారు. ఆయన వెంట ఏపీడీవో సదానందం, ఏపీవో పూర్ణిమ, సిబ్బంది ఉన్నారు.

కౌటాల : మండలంలోని నర్సరీలను మంగళవారం డీఆర్‌డీఓ శంకర్ పరిశీలించారు. మండలంలోని ముత్తంపేట, కన్కీ, మొగడ్‌దగడ్ నర్సరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలను సక్రమంగా పెంచాలన్నారు.పీడీ సదానంద్, ఏపీఓ పూర్ణిమ, ఈసీ శ్రీకాంత్ ఉన్నారు.

'డీఎస్సీని వెంటనే ప్రకటించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆసిఫాబాద్: డీఎస్సీని వెంటనే ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాకేష్, కార్తీక్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ, పీజీ, ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని, నూతన గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని పేర్కొన్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

స్వర్ణకార సంఘ సమావేశం

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో మంగళవారం స్వర్ణకార సంఘ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా ఆధ్యక్ష, కార్యదర్శులు కలికోట రాములు, ఏలేటి శ్రీకాంత్‌చారి మాట్లాడుతూ పట్టణ స్వర్ణకార సంఘం కమిటి పదవీ కాలం పూర్తయినందున ఎన్నికలు ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త కృష్ణస్వామి, సహాయ కార్యదర్శి రమణయ్య, వ ర్కింగ్ ప్రెసిడెంట్ రంగు ప్రకాష్, ఉపాధ్యక్షులు ఎర్రోజు వేణుగోపాలాచారి, కోశాధికారి వెంకటస్వామి పాల్గొన్నారు.

మెనూ పాటించాలి

కెరమెరి : కేజీబీవీ పాఠశాలల్లో మెనూ, సమయ పాలన పాటించాలని, నైట్ స్టడీ నిర్వహించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మోడి కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన మెనూ ప్రకారం బోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హరితహారంలో భాగంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారని, వాటి బాధ్యత విద్యార్థులకు అప్పగించాలని స్పెషల్ అధికారిణి మీనా కుమారిని ఆదేశించారు.

పీఎంపీ, ఆర్ఎంపీ మహాసభలను విజయవంతం చేయండి

ఆసిఫాబాద్: మంచిర్యాల జిల్లాలోని శ్రీనివాస గార్డెన్‌లో శుక్రవారం జరిగే తెలంగాణ పీఎంపీ, ఆర్ఎంపీల మహసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఆధ్యక్షుడు డాక్టర్ ఆజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల మహసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ఆయా జిల్లాల ఆర్ఎంపీ, పీఎంపీలు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు. ఈ సభలకు ముఖ్యఅతిధులుగా ఆటవీశాఖ మంత్రి జోగురామన్న, పార్లమెంట్ సభ్యుడు బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, కోనేరు కొనప్ప హజరుకానున్నట్లు ఆయన తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆజయ్

సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రూప్‌నార్ రమేష్, నాయకులు కేదారిగౌడ్, వినోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. **చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. **విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. **పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. **ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. **రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. **పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. **రైతు : నాగలి :: సైనికుడు: ---------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. **పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. **బలం: వాట్ :: విద్యుత్ : --------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. **ముఖేష్: హాకీ :: చెస్ : -------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. **కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. **హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. **భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. **న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. **చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. **ఇండియా : రూపాయి :: జపాన్ : -------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. **గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. **ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. **స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. **మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. **పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. **కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. **హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. **ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. **వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. **భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. **హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. **తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. **సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. **రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. **ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. **ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. **శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాపికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ అండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరు కోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడు తుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిము షాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ప్స్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతె నగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.


ఈ వంతెన భూ ఉపరి తలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.

ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.


ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసు కోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.



బొమ్మ గీయండి




టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

దారి కనుక్కోండి



చెప్ప గలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
లక్ష్మీ కళామందిర్ 70 ఎ/సి - అల్వాల్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
వెంకటేశ్వర - మంచిర్యాల
రాజేష్ - గోదావరిఖని
మహేశ్వరి - కొత్తగూడెం
భద్రాద్రి - భువనగిరి
నటరాజ్ - జగిత్యాల
వెంకటరమణ - జడ్చర్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15, 12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
- 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,915
Cinetown - మియాపూర్ 11.00,6.15
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
ASIAN LAXMI KALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగా ఎ/సి - మియాపూర్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా
శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి
కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్‌పూర్
సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
మరియు మీ అభిమాన థియేటర్లలో

RK Media - 7799777904

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఎవరికీ పట్టని 'విద్యుత్ స్పాట్ బిల్లర్లు'!

- ఏళ్ల తరబడి పర్మినెంట్ కోసం ఎదురు చూపు
- నిరాశతో ఆత్మహత్యలు
- పర్మినెంట్ చేయాలని వినతి

నిర్మల్‌కల్చరల్: విద్యుత్ శాఖలో ఏళ్ల తరుబడి వెట్టి చాకిరి చేస్తున్నా పర్మినెంట్‌కు నోచుకోక స్పాట్ బిల్లర్స్ పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. ఏళ్ల తరబడి పర్మినెంట్‌కు నోచుకుంటామన్న బిల్లర్లు నిరాశతో ఆత్మహత్య లకు పాల్పడుతూ తనవులు చాలించుకుంటున్నారు. గత పదిహేనేళ్ళుగా కాంట్రాక్టర్ల వద్ద విద్యుత్ బిల్లులు రీడింగ్ తీసేందుకు వందల సంఖ్యలో విద్యుత్ బిల్లర్లుగా నియమితులయ్యారు. చాలా సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగ భద్రత లేక పోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు విద్యుత్ ఉద్యోగ సంఘాలు.. అ టు ప్రభుత్వం తమను పట్టించుకోక పోవడం లేదంటూ వారంతా ఆందోళనకు గురవుతున్నారు. 2014లో ఐదు జి ల్లాలకు చెందిన బిల్లర్స్ తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించా రు. వీరి ఆందోళనకు ఎన్ఐటీయూసీ-327 సంఘం మ ద్ధతు పలకడంతో 45 రోజుల పాటు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఆ సమయంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన కార్మికులు సైతం సమ్మెలో పాల్గొన్నారు. అయితే ఆందోళన సమయంలో కాంట్రాక్టర్లను తొలగిస్తారని తమకు భద్రత ఉండదని భావించిన వీరు సంఘం నాయకుల సూచనల మేరకు తిరిగి విధుల్లో చేరారు. తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరుగుతున్న సకల జనుల సమ్మె లో సైతం వీరు పాల్గొని ఆర్థికంగా నష్టపోయారు.



ఆందోళన చేస్తున్న స్పాట్ బిల్లర్లు

70శాతం బిల్లుల వసూళ్లలో కీలకం..

విద్యుత్ బిల్లుల రీడింగ్ భాధ్యత 70 శాతం వహించి ఆదాయం పెంపులో వీరి పాత్ర కీలకంగా మారింది. కాగా నెలలో 20 రోజుల్లోగా విద్యుత్ బిల్లులు రీడింగ్ పూర్తి చేయాలన్న గడువు విధించడంతో పూర్తిగా విధుల్లో పాల్గొంటారు. విద్యుత్ స్పాట్ బిల్లర్లకు అప్పటి సీఎండీ ఎన్‌పీడీసీఎల్ పీఎఫ్ సౌకర్యం కల్పించినా ప్ర స్తుతం అది కొనసాగడం లేదు. వ్యక్తి గతంగానే పీఎఫ్ చెల్లిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 120 మంది విద్యుత్ స్పాట్ బిల్లర్స్ పని చేస్తుండగా నిర్మల్ జిల్లాలో 24 మంది పని చేస్తున్నారు. విద్యుత్ శాఖలో రెండేళ్ళు సర్వీస్ పూర్తి చేసిన క్రింది స్థాయి ఉద్యోగులను ప ర్మినెంట్ చేస్తుండగా తమను నిర్లక్ష్యం చేస్తున్నారని వా రు వాపోతున్నారు. సంబంధం లేని పనులు తమకు కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ అ నుసంధానం బాధ్యత కూడా తమకే అప్పగిస్తున్నారంటున్నారు. విద్యుత్ సిబ్బంది 33 శాతం బిల్లింగ్ చేయాల్సి ఉండగా వారు సక్రమంగా నిర్వహించడం లేదు. విద్యు త్ అధికారులు, సంఘాలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తమ భవిష్యత్ అందకారంగా మారిందంటూ కలత చెంది మనస్థాపంతో మంచిర్యాల ప్రాంతానికి చెందిన విద్యుత్ బిల్లర్ యుగేంధర్ అనే వ్యక్తి రైలు పట్టాల కింద పడి ఆత్మహత్యకు పూనుకున్నాడు. అయినా ఉన్నతాధికారులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'బతుకమ్మ' ఆర్డర్‌తో

బతుకుదెరువు

- సీఎం హామీపై చెన్నూర్ చేనేత సహకార సంఘంలో పండుగ వాతావరణం
- ఉపాధి లభించడంపై సభ్యుల హర్షం
- ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటామని వెల్లడి

చెన్నూర్: చెన్నూర్ చేనేత సహకార సంఘానికి బతుకమ్మ చీరల ఆర్డర్ ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇవ్వడంపై కార్మికుల్లో హర్షం వ్యక్తమైంది. ఆంధ్రజ్యోతి పత్రిక ప్రధాన సంచికలో సోమవారం "మమ్మల్ని బతికించండి" శీర్షికన చెన్నూర్ చేనేత కార్మికుల దుస్థితిపై కథనం ప్రచురితం కాగా, సీఎం స్పందించిన విషయం తెలిసిందే! ముఖ్యమంత్రి హామీపై సంతోషంతో ఉన్న కార్మికులు, తమ దీనగాథను వెలుగులోకి తెచ్చిన 'ఆంధ్రజ్యోతి'కి రుణపడి ఉంటామని చెప్పారు. ఆంధ్రజ్యోతి కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, చెన్నూర్ చేనేత సహకార సంఘానికి కూడా బతుకమ్మ చీరల ఆర్డర్ ఇవ్వాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే! దీంతో 60 కుటుంబాలకు మేలు జరగనుంది.



మగ్గంపై బట్టలు నేస్తున్న చేనేత కార్మికులు

ఇన్నాళ్లూ తమను ఎవరూ పట్టించుకోలేదని, ఆంధ్రజ్యోతి రాయడం వల్లే ముఖ్యమంత్రి స్పందించారని కార్మికులు అభిప్రాయపడ్డారు.



ఆంధ్రజ్యోతి దినపత్రికను చదువుతున్న కార్మికులు..

● సీఎం ప్రకటన సంతోషాన్నిచ్చింది..

- ఆవిడపు లస్మయ్య, చేనేత కార్మికుడు...



సీఎం ప్రకటన మాకెంతో సంతోషాన్నిచ్చింది. బతుకమ్మ చీరలను నేసే అవకాశం రావడం అదృష్టం. మా కుటుంబాలకు జీవనాధారం దొరికింది. ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు. పత్రిక మేలును మరచిపోలేం.

● ఆంధ్రజ్యోతి కథనం వల్లే..

-పర్శ రంగయ్య, చేనేత కార్మికుడు..



ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం వల్లే సీఎం కేసీఆర్ స్పందించి, బతుకమ్మ చీరలు నేసే అవకాశం కల్పించారు. మా అందరికీ కొన్నాళ్లపాటు ఉపాధి దొరుకుతుంది. ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటాం.

● సీఎంకు కృతజ్ఞతలు..

-ఇప్పలపల్లి కిష్టయ్య, సొసైటీ అధ్యక్షుడు



చెన్నూర్ చేనేత కేంద్రానికి బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్ ఇచ్చిన సీఎంకు కృతజ్ఞతలు. గత 50 సంవత్సరాలుగా వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నాం. ఏనాడూ మా గురించి పట్టించుకోలేదు. మా దీనగాథను బయటి ప్రపంచానికి తెలిపిన ఆంధ్రజ్యోతికి రుణపడి ఉంటాం.

వర్షాలు కురువాలని

గ్రామదేవతలకు పూజలు

వాంకిడి: వర్షాలు కురువాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో రైతులు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత పదిహేను రోజుల నుంచి వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం బాజాభజంత్రీలతో నీటి బిందెలతో ఊరేగిస్తూ రైతులు మండల కేంద్రంలోని శివాలయం, హనుమాన్ ఆలయం, భివ్‌సేన్, పోచమ్మ తదితర గ్రామదేవతలకు క్షీరాభిషేకం చేసి వర్షాలు కురువాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వాంకిడిలో గ్రామదేవతలకు క్షీరాభిషేకం చేయడానికి నీటి బిందెలతో వెళ్తున్న రైతులు

అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణం ఎన్టీఆర్ నగర్‌లోని అభయాంజనేయ స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మంగళవారం పురస్కరించుకొని ఆలయ పూజారి ఆంజనేయస్వామికి వివిధ రకాల ఫలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విగ్రహానికి ఫలాలతో మాలలు వేసి అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.



రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రైల్వే వాహన పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏడీఆర్ఎం సుబ్రహ్మణ్యం

● రైల్వే ఏడీఆర్ఎం సుబ్రహ్మణ్యం

మంచిర్యాల క్రైం : మంచిర్యాల రైల్వే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైల్వే ఏడీ ఆర్ఎం సుబ్రహ్మణ్యం రైల్వే సిబ్బందికి సూచించారు. మంగళవారం రైల్వే అడిషనల్ డివిజనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, డివిజనల్ మేనేజర్ అమిత్ శర్మ, మంచిర్యాల రైల్వే స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లోని బుకింగ్ కౌంటర్, రైల్వే పరిసర ప్రాంతాలను, ప్రయాణికులు వేచి ఉండు విశ్రాంతి గదులు, రైల్వే వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో షెడ్ లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ రుసుము వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన పార్కింగ్‌లో షెడ్‌ను నిర్మించాలన్నారు. రైల్వే పరిసర ప్రాంతంలో మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల రైల్వే మేనేజర్‌తో పాటు సిబ్బంది, తదితరులు ఉన్నారు.